ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
శనివారం 8, ఏప్రిల్ 2023 8 పేజీలు



## పోలీస్ ఫైరింగ్ రేంజ్ పనులు పూర్తి



.. జిల్లా ఎస్పి సురేష్‌కుమార్

2 లో..

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 33
సహర్
ఉ॥ 04 : 39



# తెలంగాణ వచ్చాకే అభివృద్ధి సాధ్యమైంది,

- ప్రతీ ఇంటికి ప్రభుత్వ పథకాలు
- నాటికి, నేటికి తెలంగాణ ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో అనేక మార్పులు వచ్చాయి
- 2014 తర్వాత తెలంగాణ వచ్చాక వలసలు ఆగాయి
- రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- బంగల్‌పేట్‌లో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయ సమీపంలో శుక్రవారం రోజు పట్టణంలోని 10 వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భగా మంత్రి ముందుగా మహాలక్ష్మీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మెన్ కొడుకుల గంగాధర్, బంగల్‌పేట్, బోయవాడ, రాంరావుబాగ్ కౌన్సిలర్లు బిట్లింగు నవీన్, చైతన్య, రమాదేవి పద్మాకర్‌లు మంత్రికి ఘన స్వాగతం పలికారు.



2 లో..

# వేలం ప్రక్రియ లేకుండా బొగ్గు బ్లాకులు సింగరేణికి కేటాయించాలి



- మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- బిజెపి హటావో సింగరేణి బచావో
- టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య

2లో...

**నస్పూర్, ప్రభాతవార్త** వేలం ప్రక్రియ లేకుండా బొగ్గు బ్లాకులు సింగరేణికి కేటాయించాలని టిబిజికేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం తీసుకున్న బొగ్గు బ్లాకుల వేలం నిర్ణయాన్ని నిరసిస్తూ నస్పూర్ పట్టణంలోని సిసిసి కార్నర్ వద్ద నేడు నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమాన్ని సింగరేణి కార్మికులు విజయవంతం చేయాలని కోరారు.

# ఆదివాసి కొలాం మైనర్ 'బాలికకు' న్యాయం చేయాలి,



2 లో..

- అమాయకత్వమే ఆసరాగా దుండగుల నీచ కార్యం
- చట్ట ప్రకారం నింధితులను కఠినంగా శిక్షించాలి
- తుడుందెబ్బ, ఆదివాసి సంఘాల హెచ్చరిక
- నలుగురు నింధితులకు జ్యుడీషియల్ రిమాండ్

**పెంబి, ప్రభాతవార్త :** దేశం అంత రోజు రోజుకు అభివృద్ధి వైపు దూసుకెళ్తుంటే ఆదివాసి గిరిజన గ్రామాలలో ఆధార్ కార్డు అంటే తెలియని వాళ్లు ఉన్నారని వింటుంటే ఆశ్చర్యానికి గురవకుండా ఉండలేము. అలాంటి అమాయక ఆదివాసి కొలాం మైనర్ బాలికను సుమారు ఏడు, ఎనిమిది నెలల క్రితం అత్యాచారం చేశారు. నలుగురు వ్యక్తులు చేసిన అత్యాచారం కారణంగా ఆ బాలిక కడుపులో పిండం పురుడుపోసుకుంది.

# విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్

పండుగల ఆత్మీయ సమ్మేళనం
అన్ని పనులు పూర్తిచేసినాకే ఓటు అడుగుతా : ఎమ్మెల్యే రేఖానాయక్




2 లో..

**ఖానాపూర్, ప్రభాతవార్త :** టీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఖానాపూర్ మండల భారస ఆత్మీయ సమ్మేళనంను మండల కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రేఖానాయక్ హాజరై మాట్లాడారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి వెయ్యికి పైగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# సేవలకు మారుపేరు ఎమ్మెల్యే కోనప్ప

- ప్రజా ప్రతినిధిగా స్వచ్ఛంద సేవలు అభినందనీయం
- నెదర్లాండ్ దేశానికి చెందిన మహిళ సత్రం సందర్శన



2లో...

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిర్వహిస్తున్న కోనేరు నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించేందుకు వచ్చిన నెదర్లాండ్ దేశానికి చెందిన (మంత్రిని మార్కరాస్) అనే మహిళ ఇండియాలో పర్యటిస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో తొలి శాసనసభ్యులు సిర్పూర్‌ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోనేరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా పలు కార్యక్రమాల గురించి తేలుసుకున్నారు

# తెలంగాణ వచ్చాకే అభివృద్ధి సాధ్యమైంది

**మొదటిపేజి తరువాయి :** అనంతరం సభా ప్రాంగణం పక్కన ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ జెండాను మంత్రి ఆవిష్కరించారు. మంత్రికి గజమాలతో కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు అభివృద్ధికి నోచుకున్నాయని, ముఖ్యంగా నిర్మల్ జిల్లా ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో వేగంగా దూసు కుపోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముదు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజలుఅనేక కష్టాలను చవి చూశారని, తెలంగాణ వచ్చాక అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందుతున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు చేరుతున్నాయని, దీంతో 2014 తర్వాత వలసలు ఆగిపోయాయయాన్నరు. తెలంగాణ రాకముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేకమైన కరెంటు కష్టాలు ఉండేవని, తెలంగాణ వచ్చాక 24 గంటలకు కరెంటు కొరత లేదన్నారు. 19 నుంచి 59 సంవత్సరాల రైతులకు రైతుభీమా ద్వారా ప్రభుత్వం 5 లక్షల రూపాయలను తమ కుటుంబ సభ్యులకు అందజేస్తుందన్నారు. అలాగే ఏడాదికి 10 వేల రూపాయల చొప్పున రైతుబంధు పథకాన్ని కూడా అమలుచేస్తుందని తెలిపారు. ఎనిమిదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందని పేర్కొన్నారు. బీడీ కార్మికులకు 2 వేల రూపాయల జీవన భృతిని అందజేయడం జరిగిందన్నారు.అలాగే నిర్మల్‌లో మొత్తం 80 వేల వరకు వృద్దాప్య, వితంతు, ఆసరా పెన్షన్‌లు అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడిబిడ్డల పెళ్లిళ్ల కానుకగా 11116 రూపాయలను



చెక్కుల రూపంలో అందజేశామన్నారు. దీంతో ప్రజలు కేసీఆర్‌ను పెద్దకొడుకుగా భావిస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత కంటి వైద్య శిభిరంలో ఇప్పటి వరకు కోటి మంది వరకు కంటి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. ఇదేకాకుండా ఆసుపత్రిలో ఆపరేషన్ జరిగిన వెంటనే కేసీఆర్ కిట్‌ను అందజేయడం, ఆడబిడ్డ పుడితే 12 వేల రూపాయలు, మగబిడ్డ పుడితే 10 వేల రూపాయలను ప్రభుత్వం ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందిస్తున్నామని, ఇక్కడి ప్రాంత ప్రజలకు కొందరికి గుట్టపైన ఇండ్లు ఉండడంతో ఇసురాళ్ల గుట్ట వద్ద ట్యాంక్‌ను నిర్మించి అందులో నీటిని నింపి ఇంటింటికి శుద్ద జలాన్ని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. దీంట్లో భాగంగా ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ అందించడం జరిగిందన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మివాడలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ప్రజలకు కేటాయించడం జరిగిందని, త్వరలోనే దీనిని సీఎం కేసీఆర్ ఇక్కడికి వచ్చి ప్రారంభోత్సవం చేయనున్నారని పేర్కొన్నారు. ఈనెల చివరికి లేదా వచ్చేనెలలో ఎల్లపల్లి సమీపంలో నిర్మించిన కలెక్టరేట్‌ను, అలాగే మెడికల్ ప్రారంభోత్సవాలకు సీఎం కేసీఆర్ రానున్నారని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు ఒకప్పుడు సిలిండర్ 400 రూపాయలు ఉంటే నేడు 1200 రూపాయలకు చేరుకుందని, పెట్రోల్ ధరలు 60 రూపాయలకు లీటరు ఉంటే నేడు 120కి చేరిందన్నారు. సీఎం కేసీఆర్‌ను నేడు ఎదుర్కొనలేక తన కుమార్తె అయిన కవితను ఈడి వేదిస్తున్నారని అన్నారు. అలాగే త్వరలో కేసీఆర్ గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ అంద జేయడం జరుగు తుంద న్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండడానికి పౌష్టికా హారంతో కూడిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్‌కూడా పంపిణీ చేయ డం జరుగుతుందని మంత్రి తెలిపారు. అంతకు ముందు 10 వార్డుల కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ కాలనీల్లో ఆలయాల అభివృద్ధి జరిగిందని, వార్డుల్లో పేదలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ప్రతీ ఇంటింటికి అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నందుకు వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వెన్నెల డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో 3, 4, 5, 6.. 10 వార్డుల కౌన్సిలర్లు బిట్లింగు నవీన్, రమాదేవి పద్మాకర్, చైతన్య, ఎడిపెల్లి నరేంధర్, లక్కాకుల నరహరి, వేణు, లక్ష్మి, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, టిఆర్ఎస్ పట్టణాధ్యక్షులు మారుగొండ రాము, గ్రంథాలయ చైర్మెన్ రాజేంధర్, మార్కెట్ చైర్మెన్ చిలుక రమణ, ధర్మాజి రాజేంధర్, పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, అల్లోల సురేంధర్‌రెడ్డి, యువ నాయకులు అల్లోల గౌతంరెడ్డి దివ్యారెడ్డి, ముడుసు సత్యనారాయణ, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పది వార్డుల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసి కొలాం మైనర్ బాలికకు న్యాయం చేయాలి

**మొదటిపేజి తరువాయి :** విషయం తెలిసిన యువకులు గర్భస్రావమాత్రలను వేసుకోమని చెప్పి దారునాన్ని దాచే ప్రయత్నంచేశారు. నాలుగు రోజుల క్రితం ఆ మాత్రలు వేసుకున్న బాలికకు రాత్రి తీవ్ర కడుపునొప్పి రావడంతో కంగుతిన్న తల్లితండ్రులు బాలిక నుంచి విషయాన్ని తెలుసుకున్నారు. అర్థరాత్రి కడుపులోనే మరణించిన పిండం తీవ్ర రక్తస్రావం జరిగి బయటకు రాగా పిండాన్ని ఇసుకలో కప్పి ఉంచిన ఘటన పెంబి మండలంలోని తులసిపేట గ్రామంలో జరిగింది. మరుసటి రోజు ఉదయం మండల కేంద్రంలోనిపోలీస్‌స్టేషన్‌కు వచ్చి జరిగిన



సంఘటన వివరాలను పోలీసులకు తెలిపారు. దీంతో పోలీసులు విచారణ జరిపి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని తుడుందెబ్బ ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. బాధితులకు తగిన న్యాయం చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని అన్నారు.

### నలుగురు నిందితులకు జ్యూడిషిల్ రిమాండ్

ఆదివాసి మైనర్ బాలిక అత్యాచారం , ఫోక్సో కేసులో నలుగురు నేరస్థులను నిర్మల్ డిఎస్పీ అరెస్ట్‌చేసి జ్యూడిషిల్ రిమాండ్ గురించి నిర్మల్ సబ్ కోర్టు జడ్జి ముందు హాజరుపర్చగా నిర్మల్ సబ్‌జైలుకు జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

# పోలీస్ ఫైరింగ్ రేంజ్ పనులు పూర్తి

## త్వరలో ప్రారంభం

*వాంకిడి,ప్రభాతవార్త:*

**మొదటిపేజి తరువాయి :** వాంకిడి మండలం ఇందాని గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ ఫైరింగ్ రేంజ్‌ను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ గత సంవత్సరం ఈ ఫైరింగ్ రేంజ్ పనులు ప్రారంభించబడి, ఇప్పుడు పూర్తి అయ్యాయని, త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. గతంలో ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి ఫైరింగ్‌రేంజ్‌కి వెల్లి ఫైరింగ్ నిర్వహించే వారు. ఇది దృష్టిలో ఉంచుకొని మన ఆసిఫాబాద్ జిల్లా పోలీసులకు ప్రత్యేకంగా ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఇందు కోసం ఇంధాని గ్రామ శివారులో పోలీస్ శాఖకు చెందిన భూమిలో కొత్తగా ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే ఈ ఫైరింగ్ రేంజ్ ప్రారంభం ఉంటుందని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అచ్చేశ్వర్‌రావు, డీఎస్పి శ్రీనివాస్, వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్ పాల్గొన్నారు.



# వేలం ప్రక్రియ లేకుండా బొగ్గు బ్లాకులు సింగరేణికి కేటాయించాలి

*నస్పూర్, ప్రభాతవార్త*




**మొదటిపేజి తరువాయి :** బిజేపి హటావో సింగరేణి బచావో అనే నినాదంతో, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో సింగరేణి కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేయాల్సి న ఆవశ్యకత ఉందన్నారు. సింగరేణిని ప్రైవేటికరించబోమని గత ఏడాదినవంబర్ 12న రామగుండంలో ప్రధాని ఇచ్చిన మాట తప్పారని అన్నారు. బొగ్గు బ్లాకుల ప్రవేటికరణతో సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్ధకంగా మారే అవకాశం ఉందన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు జీవనాడి లాంటిదని, సింగరేణి సంస్థ లేకపోతే ఉత్తర తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. సింగరేణి పై ఆధారపడి పలు బొగ్గు ఆధారిత పరిశ్రమలు, థర్మల్ విద్యుత్ ఆత్పత్తి కేంద్రాలు మనుగడ సాగిస్తున్నాయని తెలిపారు. మహా ధర్నా కార్యక్రమానకి రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్కసుమన్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, డి. అన్నయ్య, మంద మల్లా రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, వెంగల కుమారస్వామి, పెట్టేం లక్ష్మణ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్

**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా పలువురు గ్రామ అధ్యక్షులు, సర్పంచ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడూ లేనివిధంగా అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. వీధి వీధికి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ నీళ్లతోప్రతీ గ్రామం సుందరంగా తీర్చిదిద్దిన ఘన తెరాసా ప్రభుత్వానిదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలుతో తెలంగాణ సమగ్ర అభివృద్ధిలో పయనిస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. నిరంతర కరెంటు సరఫరాతో రైతులకు కరెంటు, సాగునీటి కష్టాలు తీరాయన్నారు. రైతుబంధు, రైతుభీమా పండించిన పంటకు గిట్టుబాటు ధర కొనుగోలు కేంద్రాల వద్ద చివరి ధాన్యాన్ని కొంటున్నామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్లు అందజేస్తున్నామన్నారు. రాబోయే కాలంలో గ్రామ గ్రామాన పాదయాత్ర చేసి తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ చేస్తున్న పనుల గురించి ప్రతీ ఒక్కరికి వివరిస్తామన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలను అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్, మార్కెట్ కమిటి చైర్మెన్ పుప్పాల శంకర్, వైస్ చైర్మెన్ శ్రావణ్, జడ్పిటిసి వెంకగౌడ్, రాజ గంగన్న, చరణ్, ఖానాపూర్ మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## సేవలకు మారుపేరు

# ఎమ్మెల్యే కోనప్ప

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:*

**మొదటిపేజి తరువాయి :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిర్వహిస్తున్న కోనేరు నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించేందుకు వచ్చిన నెదర్లాండ్ దేశానికి చెందిన (మంత్రిని మార్క్‌రాస్) అనే మహిళ ఇండియాలో పర్యటిస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో తొలి శాసనసభ్యులు సిర్పూర్‌ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోనేరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా పలు కార్యక్రమాల గురించి తెలుసుకొని శుక్రవారం అన్నదాన సత్రాన్ని సందర్శించి, భోజనం చేసేందుకు వచ్చిన ప్రజలకు భోజనం వడ్డించి రుచి చూశారు. ఎమ్మెల్యే సతీమణి కోనేరు రమాదేవిని చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా మంత్రిని మార్క్‌రాస్ మాట్లాడుతూ ఇప్పటికి పలు దేశాల్లో పర్యటిస్తూ స్వచ్ఛంద పలు సేవా సంస్థలు చేపడుతున్న సేవ కార్యక్రమాల గురించి తెలుసుకున్నాం, కానీ తెలంగాణ రాష్ట్రంలో ఓ ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధిగా ఉంటూ సేవ చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. ఆమె వెంట స్థానిక కిట్టిపార్టీ మహిళలు మామిడాల మమత, సిరిమల్లె మంజుల, గడ్డం అరుణ,ఉన్నారు.

నిర్మల్ వార్త

# ముదిరాజ్‌లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- దోషులను కఠినంగా శిక్షించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నేతల డిమాండ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో ముదిరాజులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు సలేంధర్ శివయ్యలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌లపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముదిరాజ్ సామాజిక వర్గ కుటుంబాలపై గ్రామ బహిష్కరణతో పాటు మూకుమ్మడిగా దాడులు జరిపి గ్రామ బహిష్కరణ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో కమ్మర్‌పల్లి మండలం కొత్తూరులో ముదిరాజ్‌లపై గ్రామ బహిష్కరణ జరిపి మూడు నెలలపాటు ఇబ్బందులకు గురిచేసిన సంఘటన మరిచిపోకముందే వేముల ప్రశాంత్‌రెడ్డి పక్క గ్రామంలోనే ఈ విధంగా ముదిరాజ్ సామాజిక వర్గంపై గ్రామ బహిష్కరణ విధించడంతోపాటు మూకుమ్మడిగా దాడి జరపడాన్ని ప్రతీ ఒక్కరం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సమాజం తలదించుకునేలా విడిసిలు ముదిరాజ్ సామాజిక వర్గంపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టంచేశారు. చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకుంటున్న విడిసిలపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని మండిపడ్డారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ బండి ప్రకాష్ మౌనం వీడీ ముదిరాజ్‌లపై జరుగుతున్న దాడులను ఖండించాలని, దీనిపై స్పందించాలని వారు కోరారు. వరుసగా జరుగుతున్న దాడులను, గ్రామ బహిష్కరణల దాడులపై త్వరలోనే మానవహక్కుల కమీషన్ చైర్మెన్‌కు ఆశ్రయించి ఫిర్యాదు చేయనున్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నేతలు వెల్లడించారు.

# హోంగార్డు కుటుంబాన్ని ఆదుకుంటాం : జిల్లా ఎస్పీ

లోకేశ్వరం, ప్రభాతవార్త :



లోకేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు తుంగెన నర్సింగ్‌రావు గురువారం రాత్రి విధులు నిర్వహించుకుని తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ మండలంలోని గడ్‌చాంద గ్రామంలోని ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమలతో నివాలులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియలు నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి పోలీసుశాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారులకు ప్రభుత్వపరంగా అందాల్సిన అన్ని సహాయాలను తక్షణమే అందజేసేవిధంగా చూస్తామని తెలియజేశారు. ఆయన వెంట భైంసా ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్, ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి, లోకేశ్వరం ఎస్సై సాయికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా ఉచిత అంబలి పంపిణీ

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ వద్ద పాకాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమానికి శుక్రవారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరై ప్రజలకు అంబలిని పంపిణీ చేశారు. వేసవిలో అంబలి సేవించడం ద్వారా శరీరంలో ఉష్ణోగ్రతలను సమంచేసి ఎండవేడిమి నుంచి ఉపశమనం కలుగుతుందని మంత్రి అన్నారు. గత ఆరు సంవత్సరాల నుంచి ప్రతీ వేసవిలో రెండు నెలలు ఉచితంగా అంబలిని పంపిణీ చేస్తున్నందుకు పాకాల రాంచందర్‌ను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అభినందించారు.

## ఖానాపూర్ మండలంలో దివ్యాంగులకు బస్‌పాస్‌మేళా

ఖానాపూర్, ప్రభాతవార్త :



అర్హులైన దివ్యాంగులకు ఆర్టీసీ ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలంలో ఖానాపూర్ బస్టాండ్ నందు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు ఇస్తున్నట్లు డిపో మేనేజర్ ఎన్.సాయన్న తెలిపారు. ఆర్థో 40 శాతంపైన ఉన్నవారు అర్హులు. ఆంగవైకల్యం, చెవిటి, మూగవారు 100 శాతం ఉండాలని పేర్కొన్నారు. సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఒక ఫోటో 50 రూపాయల ఐడి కార్డు ధర చెల్లిస్తే దివ్యాంగులు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్ తీసుకోవచ్చని, ఈ అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులు సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు.

## జామ్ గురుకుల పాఠశాల విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సారంగాపూర్, ప్రభాతవార్త :



సోన్ మండలంలోని పాక్‌పట్ల గ్రామానికి చెందిన మహిత అనే చిన్నారి సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకుంటూ ఇటీవల అనుమానస్పద స్థితిలో మరణించింది. చిన్నారి కుటుంబం కావడంతో పాక్‌పట్ల గ్రామానికిచెందిన స్థానిక నాయకులు మార గంగారెడ్డి, పాఠశాల పేరెంట్స్ కమిటి అధ్యక్షుడు దరువు భోజన్న దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి శుక్రవారం రోజు అమ్మాయి కుటుంబానికి రూ.14000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భగా భోజన్న మాట్లాడుతూ ప్రభుత్వం వారికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఆర్థిక సహాయం చేసిన పేరెంట్స్ కమిటికి చిన్నారి తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటి సభ్యులు గౌతమ్, ప్రభాకర్, రాము, అనంత్‌బాబు, గణేష్, శ్రీనివాసశర్మ, శంకర్, జగదీష్, లక్ష్మి,శ్రీనివాస్, శ్రీను, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



అన్నివర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిషలు కృషిచేస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐఎ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఆయన హజ్ యాత్రికులకు మెడికల్ క్యాంపు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అన్నివర్గాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తుందని తెలిపారు. హజ్‌యాత్రికులకు ప్రభుత్వం అన్నివిధాల అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హజ్ యాత్రికులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ముధోల్ నూతన ఎస్సైకి ఘన సన్మానం

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్సై సాయికిరణ్‌ను ఆష్ట సర్పంచ్ సుకన్య రమేష్, ఉప సర్పంచ్ సంధ్యారాణి సునీల్, ఎంపిటిసి సునీత పోశెట్టి, మాజీ సర్పంచ్ అశోక్‌లు శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భగా ఎస్సై మాట్లాడుతూ ముధోల్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు ప్రతినిధులు సహకారం, పోలీసుశాఖకు పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

## రబీంద్ర పాఠశాలలో మోడల్ నవోదయ పరీక్ష

ముధోల్, ప్రభాతవార్త :



రబీంద్ర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన నవోదయ నమూనా పరీక్షకు విశేష స్పందన లభించింది. భైంసా డివిజన్ పరిధిలోని కుంటాల, భైంసా, ముధోల్ మండలాలల్లోని సుమారు 10 పాఠశాలల నుంచి 317 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వివిధ పాఠశాలలల ప్రిన్సిపాల్‌లు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పరీక్షలు ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి కష్టపడేతత్వం పోటీని తట్టుకునేందుకు ఇటువంటి మోడల్ టెస్టులు ఉపకరిస్తాయని అన్నారు. పరీక్షను పాఠశాలలో నిర్వహించడం చాలా గర్వకారణమని, పాఠశాలలో నిర్వహించిన పరీక్షలో పాల్గొనేలా చేసిన ఉపాధ్యాయులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ముందస్తు జాగ్రత్తలే ఆరోగ్యానికి రక్ష

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :




ముందస్తు జాగ్రత్తలే ఆరోగ్యానికి రక్ష అని సీనియర్ సివిల్ జడ్జి కె.అజేష్ కుమార్ అన్నారు. జిల్లాలీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 7వ తేదిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మీవెంటే మేముంటాం.. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ సీఎం కేసీఆర్

**-ప్రతిపక్ష పార్టీలకు సరైన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది**

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :





రెబ్బెన మండల కేంద్రంలోని కేకే గార్డెన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావులు ప్రతిపక్షాలకు సరైన బుద్ధి చెప్పే సమయం ఆసన్నం అయింది అని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ ఈరోజు మేము చట్ట సభల్లో ఉన్నామంటే దానికి ప్రధాన కారణం పార్టీ కార్యకర్తలునని వారిచ్చిన బలమే అని వారు అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. సొంత స్థలం ఉన్న వారికి త్వరలోనే మూడు లక్షల రూపాయలతో ప్రభుత్వం ఇంటి నిర్మాణం కొరకు కృషిచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుతమైన సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. సంక్షేమ రంగంలో దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. రైతుల కోసం రైతుబంధు, రైతుభీమా నిరుపేద ప్రజల కోసం కళ్యాణలక్ష్మి షాది ముబారక్, ఆసరా పెన్షన్లు, కేసిఆర్ కిట్లు ఇలా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అందించి ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి మన కేసిఆర్ అని అన్నారు. 9 సంవత్సరాల పరిపాలనలో కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని రాబోయే రోజుల్లో బంగారు తెలంగాణ సాధించి తెలంగాణ దేశంలోని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం కేసిఆర్ ఎంతో కృషిచేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలుఇపించుకోవడం మన అందరి బాధ్యతని అని గుర్తు చేశారు. దీని కోసం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేసి పార్టీని మంరిత బలోపేతం చేయడానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. కాగా మండలంలోని పైకాజిగూడ గ్రామస్థులు తమకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వగా స్పందించిన జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించిన తర్వాతనే మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతామని అదే విధంగా జిల్లాలోని ప్రతీ గ్రామంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు గాని అంతర్గత రోడ్లు, డ్రైనేజి వ్యవస్థలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజిలో బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అడ్డంగా దొరికి పోయినాడు అని వారికి తెలంగాణ విద్యార్థులు తగిన సమయంలో బుద్ది చెప్తారని హెచ్చరించారు. ముందుగా గంగాపూర్ ఆర్చి వద్ద నుండి టీఆర్ఎస్ కార్యకర్తలు ఆధ్వరనంయలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, ఎమ్మెల్సీ దండె విఠల్, జిల్లా ఇంచార్జి నారదాసు, లక్ష్మణరావు పాల్గొని కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జై తెలంగాణ జై కేసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్లన్నీ మారుమోగేలా పార్టీ జెండాలతో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు.

**కార్యకర్తలో నూతన ఉత్తేజం...**

రెబ్బెన మండల కేంద్రంలోని కేకే గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ ఫార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలిరావడంతో నూతన ఉత్తేజం కలిగించింది. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పలు లభివృద్ధి పనులపై మాట్లాడుతూ పార్టీ అండగా ఉంటూ నిరంతరం పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను పార్టీ ఎప్పుడు మరువదని అటువంటి వారిని గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కార్యకర్తలకు భరోసా కల్పించారు. దీంతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజం పెరిగిపోయింది. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ గాదవేణి మల్లేష్, రెబ్బెన ఎంపీపీ సౌందర్య, జడ్పీటిసి సంతోష్, టీబీజీకేఎస్ ఉపాధ్యాక్షులు ఎం.శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ సంజీవ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సోమశేఖర్, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు సంఘం శ్రీనివాస్‌తో పాటు మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వనజ, వైస్ చైర్మన్ శంకరమ్మ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పోలీసులకు సన్మానం

కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :



హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించిన శోభా యాత్ర ప్రశాంతంగా, ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా కొనసాగేలా సహకరించిన కాగజ్‌నగర్ డివిజన్ పోలీసులను శుక్రవారం భజరంగ్‌దళ్ సభ్యులు కలిసి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, పట్టణ సీఐ బుద్దెస్వామి, ఎస్ఐలు చంద్రశేఖర్, కళ్యాణ్‌లకు శాలువాలు కప్పి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా కన్వీనర్ శివగౌడ్ మాట్లాడుతూ శోభాయాత్రలో నియోజకవర్గంలోని ఆయా మండలాల హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఈ యాత్ర సందర్భంగా ఉదయం నుండి యాత్ర ముగిసే వరకు డివిజన్ పోలీసులు భారీ బందోబస్తు కల్పించి శాంతియుతంగా శోభాయాత్ర జరిగేలా సహకరించారని అన్నారు. శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

కౌటాల, ప్రభాతవార్త :



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కౌటాల పోలీసుల ఆధ్వర్యంలో ముస్లింలకు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రతీ పండగను కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని కౌటాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో హిందూ సోదరులకు ముస్లీం సోదరులు మజ్జిగ, షర్బత్, మంచినీరు పంపిణి చేయడం అభినందనీయం అన్నారు. ప్రతీ పండుగను కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ విందులో కో ఆప్షన్ సభ్యులు అజ్మత్ అలీ, మత గురువు మహమ్మద్ కలీం, ముస్లీంలు హిందువులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన ప్రధాని

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి వచ్చే నైతిక హక్కు ప్రధానికి లేదని విమర్శించారు. ప్రధాని రాకను వ్యతిరేకిస్తూ ఏఐటీయూసి ఆధ్వర్యంలో సింగరేణి, ఆర్టీసి కార్మికులతో పాటు జిల్లాలోని సంఘటిత,అసంఘటిత కార్మికులు జిల్లాలోని అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నాలుగు బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలని, కోల్ ఇండియాలో విదేశీపెట్టుబడులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీసికి 4శాతంతో డిజిల్‌ను ఇవ్వాలని ఎలక్ట్రికల్ బస్సులకు అందజేసి సబ్సిడి నేరుగా ఆర్టీసికి ఇవ్వాలని అన్నారు. గిరిజన యూనివర్సిటి తోపాటు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో నెదర్లాండ్ మహిళ ప్రత్యేక పూజలు

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త:



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో శుక్రవారం నెదర్లాండ్‌కు చెందిన విదేశీ మార్కరాస్ అనే మహిళ ప్రత్యేక పూజలు చేయించి నట్లు ఆలయ ఈఓ వేణుగోపాల్ గుప్తా, ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావులు తెలిపారు. ఈ సందర్భంగా ఆ మహిళకే అర్చకులు సంతోష్ శర్మ అభిషేకం, ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యురాలు మామిడాల మమత, మంజుల, అరుణ పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

కౌటాల ,ప్రభాతవార్త:



యువత క్రీడల్లో రాణించాలని ఉన్నతంగా ఎదగాలని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుడ్లబోరి గ్రామంలో క్రీడాకారులకు టీ షర్టులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా పోటీల్లో పాల్గొని వారి ప్రతిభకను వెలువరించాలని, యువత విలువైన సమయాన్ని వృదా చేయకుండా చదువు, ఉద్యోగం, క్రీడలపై దృష్టి చారించాలని ఆయన తెలిపారు. గ్రామాల్లోని యువత వ్యసనాలకు అలవాటు పడకుండా చూసుకోవాలని బెట్టింగులు, గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు కాకూడదని అలా అయిన వారు ఆర్థికంగా ఆరోగ్యంగా కుటుంబాలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

కౌటాల ,ప్రభాతవార్త:



గుడ్ ఫ్రైడే వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మడలంలోని విజయనగరం, కౌటాల మండల కేంద్రంలోని కల్వరి గుట్టపై క్రైస్తవులు ఏసుప్రభు యొక్క ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుప్రభును సిల్వను కొట్టి మోస్తూ కల్వరి గుట్టపైకి ఎలాగైతే తీసుకెళ్లి సమయంలో ఏసుప్రభు శిలువ మోస్తూ 14 చోట్ల ఆగి చేసిన ప్రార్థనలు గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు ప్రార్థనలు గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు ప్రార్థనలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో కల్వరి గుట్ట వద్ద నిర్వహించిన ప్రార్థనలో మండల కేంద్రంలో పాటు యాపలగూడ బాలాజీ అన్‌కోడ,సిర్పూర్ (టి), ఆసిఫాబాద్ ప్రాంతాల నుండి క్రైస్తవులు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్లు సిజో బెర్నాల్డ్, టోమ్, సతీష్ మనోజ్, క్రైస్తవులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని విజయవంతం చేయండి

## -మాలీమహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్టుకులే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రముఖ సంఘసంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక ఉద్యమ పితామహుడ మహాత్మా జ్యోతిబాపూలే 196వ జయంతిని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్



పెట్టుకులే అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆవరణలో గల పూలే దంపతుల విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బహుజన కులాలన్ని ఈనెల 11వ తేదీన పూలే జయంతి రోజు ఆ మహనీయునికి నివాళులర్పించాలన్నారు. ఈకార్యక్రమంలో మాలి మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న సిండే, జిల్లా ప్రధాన కార్యదర్శి వాడగురే ఉత్తం, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఉమేశ్‌రావు డోలే అన్నారు.

# పుణ్యతిథి కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతవార్త:

బాజీరావు బాబా పుణ్యతిథిని పురస్కరించుకొని ప్రత్యేక నిర్వహించే సప్తప ముగింపు వేడుకల్లో భాగంగా జైనథ్ మండలం లోని కరంజి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలను కొనసా గించారు. మొదట బాజీరావు బాబా చిత్రపటానికి పూజలు నిర్వహించి బాజీరావు బాబా శోభాయాత్రను కొనసాగించారు. అనంతరం అక్కడి ఏర్పాటు చేసిన భజన మండలిలో పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాజీరావు బాబా పుణ్యత కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. బాజీరావు బాబా స్ఫూర్తి కట్టుబాట్లు నియమాలు నేటి యువతతో పాటు గ్రామాలను సైతం సన్మార్గంలో నడిపిస్తూ ఆధ్యాత్మికతను దోహదపడిందన్నారు. వారి అడుగుజాడల్లో మద్యం మాంసాహారాలు మాని గ్రామంలో పరిశుభ్రత వైపు అడుగులు వేస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్‌రౌత్ మనోహర్, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జిల్లా



రైతుబంధు సమన్వయ అధ్యక్షులు రోకళ్ల రమేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, మహేందర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఇంద్రదేవికి ఆదివాసీల ప్రత్యేక పూజలు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఆదివాసీల ఆరాధ్యదైవం ఇంద్రదేవి వద్ద ఆదివాసీలు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజల నిర్వహించారు. శుక్రవారం ఇంద్రదేవి ఆలయం వద్ద చైత్ర మాసంను పురస్కరించుకొని వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంద్రదేవికి ప్రత్యేక వంటకాలతో చేసిన ఆహార పదార్థాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు మంచిగా పండాలని ఇంద్రదేవికి వేడుకున్నారు.

# చిన్నపత్రికల స్టాఫర్‌లకు నిజం న్యూస్ ఆధ్వర్యంలో సత్కారం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



న్యూస్ రాయలంటే భయం, ఇంకా ఎవరు ఏమైన కామెంట్స్ చేస్తారేమోనని, హే జరుగు నీది పీడిఎఫ్ పేపర్, యూట్యూబ్ చానెల్ అంటూ అవమానపరిచిన వాళ్లకి మాకంటూ బలముంది, మా సిర నుంచి జారే అక్షరపదానికి ఎంతటి విలువుందో అని పిడిఎఫ్ పేపర్స్, ఎలక్ట్రానిక్స్ మీడియా స్టాఫర్లు శుక్రవారం రోజు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అందులో భాగంగా గౌరవ అధ్యక్షులుగా గుమ్ముల అశోక్(జనం సాక్షి), వెంకగారి భూమయ్య(ప్రజాపక్షం), అలాగే జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాసచారి(ప్రజాదర్బార్), ప్రధాన కార్యదర్శిగా రాజేశ్వర్ (నేటి మన దేశం), కోశాధికారిగా వరప్రసాద్(లోక్ జాగరణ), వర్కింగ్ ప్రసిడెంట్ దేదామ యోగేష్ కుమార్( నినాదం), ఉపాధ్యక్షులుగా నర్సయ్య(నిజం), హన్మాండ్లు (వార్త), సహా కార్యదర్శులుగా ఇంతియాజ్ అలీ(కబురు), ప్రచార కార్యదర్శిగా ప్రసాద్(చార్మినార్ ఎక్స్‌ప్రెస్), కార్యవర్గ సభ్యులుగా రమేష్(తెలుగు ప్రభ), సాయిరాజ్(వుదయం), అనిల్ (జనం వెలుగు)లను నూతనంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గానికి నిజం న్యూస్ స్టాపర్ నర్సయ్య, రేకుల అశోక్, మోహన్‌దాస్, పురుషోత్తం, రాకేష్, రాముల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గానికి ఘనంగా సన్మానించారు.

# బాసర ఆలయంలో భక్తుల రద్దీ

ముధోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో శుక్రవారం భక్తుల కోలాహలం నెలకొంది. బహుళ విదియ, శుక్రవారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు, చిన్నారులు అమ్మవారి దర్శనానికి మండపాలలో ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు వేద పండితులు నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు ఉండడంతో పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు మంచి మార్కులు రావాలని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి తరలిరావడంతో భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

# పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ ఒక సంజీవిని

## -జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త:

పేదల ఆరోగ్యానికి ముఖ్య మంత్రి సహాయనిధి ఒక సంజీవిని లాంటిదని జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తమ నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన లక్ష రూపాయల చెక్కును రహపల్లి గ్రామానికి చెందిన రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. సీఎం కేసిఆర్ పేదల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారని, జిల్లాలో ఇప్పటికే కోట్లాది రూపాయాలను సీఎం సహాయ నిధి నుండి అందివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# సొనాల గ్రామంలో ముందస్తు అరెస్టులు

బోథ్, ప్రభాతవార్త:

సొనాలను మండలంగా ప్రకటించే వరకు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సొనాల గ్రామానికి వస్తే అడ్డుకుంటామని సొనాల మండల సాధన కమిటీ ప్రకటించింది. శుక్రవారం మండలంలోని సొనాల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ అదనపు గదుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే రానున్న సందర్భంగా సొనాల మండల సాధన కమిటీ సభ్యులు అడ్డుకుంటారో అన్న అనుమానంతో వారిని ముందస్తుగానే అరెస్ట్ చేశారు.ఎమ్మెల్యే పర్యటన పోలీసు బందోబస్తు మధ్య కొనసాగించాలని భావించినా కానీ గ్రామంలో కొద్దిగా అలజడి నెలకొనడంతో చివరకు ఎమ్మెల్యే రాకుండానే హడావిడిగా జడ్పీటీసీ సంధ్యారాణితో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సదానందం, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని కుచ్లాపూర్ గ్రామంలోని సీరం భూమవ్వ ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈవిషయం తెలుసుకున్న తులశ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కుటుంబ సభ్యులను పలకరించి సంఘటన ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే 8వేలు కూడా తక్షణవే అందించాలని అధికారులకు సూచించారు. అలాగే నష్టపరిహారాన్ని ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని తెలియజేశారు. అలాగే పిప్పల్ ధరి గ్రామపంచాయతీలో ఆత్రం లక్ష్మణ్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి వైద్య ఖర్చులకు రూ.5వేలు అందించి కుటుంబానికి ఆసరాగా నిలిచారు. ఇరు కుటుంబాల వారు తుల శ్రీనివాస్ వెల్ఫేం సొసైటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వెల్ఫేర్‌సొసైటీ సభ్యులు అభిలాష్ బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు బండారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# అక్రమ కలప పట్టివేత

నేరడిగొండ, ప్రభాతవార్త:



అక్రమంగా నిల్వ ఉంచిన కలపను ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని శుక్రవారం ఫారెస్ట్ అధికారి ఎఫ్ఆర్ఓ గణేష్, ఫారెస్ట్ సిబ్బందితో దాడి నిర్వహించారు. కుంటాల, నాగమల్యాల, సిరిచెల్మ గ్రామాల్లో దాడి చేయగా రూ.5వేల విలువగల కలపను పట్టుకున్నారు. ఈదాడిలో ఎమ్మార్వో గణేష్, కేటీఆర్ ఎఫ్ఆర్ఓ వహాబ్, కుంటాల ఎఫ్ఎస్ఓ వసంతరావు, ఎఫ్ఎస్ఓలు, నేరడిగొండ ఎఫ్‌బీఓ బీమ్‌జినాయక్,ఎఫ్‌బీఓ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

కాగజ్‌నగర్ టౌన్,(ప్రభాతవార్త): ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మెడికల్ హెల్త్ అధికారి రామకృష్ణ పాల్గొని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని తగినంత పోషకాహారాలను తీసుకోవాలని, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న తక్షణమే వైద్యుల్ని సంప్రదించి వారి సూచనల మేరకు ఆరోగ్య సూత్రాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ హెల్త్ ఆఫీసర్ సీతారాం, డీపీఓ ధరమ్‌సింగ్, డీఐఓ కృష్ణ ప్రసాద్, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, సూపర్‌వైజర్లు, జూల చంద్రయ్య, ఖాదర్ పాషా, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పేపర్ లీకేజీకి కారకులు కేసీఆర్ కుటుంబం

నార్కట్‌పల్లి,ఎప్రిల్ 7 ప్రభాతవార్త



పార్టీలు మారిన ప్రజాప్రతినిధులను బర్తరఫ్ చేయాలని మునుగోడు మాజీ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచి టీఆర్ఎస్‌లో చేరిన చిరుమర్తి మరియు మిగతా 10 మంది సభ్యత్వాన్ని చిత్తశుద్ధి కలిగిన నాయకులైతే రద్దు చేయాలని కాని నిబద్ధతగా బిజెపిని నమ్ముకుని ఉన్న బండి సంజయ్ సభ్యత్వాన్ని రద్దు చేయమనడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో పార్టీ కార్యకర్త నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంటు ప్రారంభోత్సవానికి ఆయన హాజరయి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మోసానికి నమ్మకద్రోహానికి మారుపేరుగా ఉన్న చిరుమర్తి లింగయ్యను నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, ఆయన ఆర్థిక స్థితిగతులలో మార్పులనూ గమనిస్తున్నారని ఆయన అన్నారు వచ్చే ఎన్నికల్లో చిరుమర్తికి డిపాజిట్లు కూడా దక్కవని , ఆయన వెంట ఉండే నాయకులే చిరుమర్తి గెలుపును కోరుకోవడం లేదని అన్నారు. డ్రామాలకు కేరాఫ్‌గా ఉన్న కేసీఆర్ కుటుంబమే లీకేజీలకు సూత్రదారులని, వారిని ప్రశ్నించే గొంతుకగా ఉన్న బండి సంజయ్‌పై అసత్య ఆరోపణలు చేస్తూ అక్రమ కేసులలో ఇరికిస్తున్నారని ఆయన ఆరోపించారు.మునుగోడు ఎన్నికల సందర్భంగా తన గెలుపును జీర్ణించుకోలేక దొంగ దెబ్బ తీయడానికే ఎమ్మెల్యేల కొనుగోలు వీడియోలు అంటూ దొంగ వీడియోలను విడుదల చేసి ప్రజలను పక్కదోవ పట్టించారని అన్నారు. నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తే ప్రభుత్వాలు మరుతాయా, బిజెపి గెలుపుని అడ్డుకోడానికే డ్రామాలు చేశారని అన్నారు. స్వలాభం కోసమే కేసీఆర్ కుటుంబం ఉద్యోగ పరీక్షల ప్రశ్నాపత్రాలను లీక్ చేసి లక్షలాది మంది నిరుద్యోగుల భవిష్యత్తును అగమ్య గోచరంగా చేసిన వారు, కేవలం కక్షపూరిత చర్యగానే పదవతరగతి ప్రశ్నాపత్రం లీక్ అంటూ ఏ1గా ఉంచి బండి సంజయ్‌ను అరెస్టు చేయడం అక్రమం అని అన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించినందుకే బండి పై కేసు నమోదు చేశారని ఆరోపించారు.అధికారం అడ్డుపెట్టుకుని దాచిన కోట్లు, చేసిన పాపాలే వారిని జైలు పాలు చేస్తాయని అన్నారు. అర్ధరాత్రి తాగిన మైకంలో ఎం చెయ్యాలో అర్థం కాక బండి సంజయ్‌ను అరెస్టు చేయించాడని కేసీఆర్‌కు ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.ఆత్మగౌరవం కోసం తెచ్చుకున్న తెలంగాణలో నాయకులు తమ ఆత్మగౌరవాన్ని సీఎం కేసీఆర్ కాళ్ళ కింద తాకట్టు పెట్టే దుస్థితి వచ్చిందని అన్నారు.ఎమ్మెల్యేలు, మంత్రులకు కనీస గౌరవం కూడా లేదని కేసీఆర్ కుటుంబానిదే రాజ్యమని ఆయన మండిపడ్డారు.సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కోరివి శంకర్, మునుకుంట్ల గణేష్,లింగాల వీరయ్య, రెస్టారెంటు యజమాని రాజునాయక్, మల్లెబోయిన రమేష్, పాల్వాయి భాస్కర్ రావు, అలంపల్లి కిషన్, తరాల శ్రీను, నడింపల్లి శ్రవణ్ కుమార్, రాజెందర్ రెడ్డి,కొప్పు శ్రీకాంత్, మండల నాయకులు, యువజన నాయకులు

# గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం

మాడ్గులపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధి గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను ముఖ్యమంత్రి కెసిఆర్ సాకారం చేస్తున్నారని నాగార్జునసాగర్ ఎంఎల్ఏ నోముల భగత్ అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలం గ్యారకుంటపాలెంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.20లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ సర్కారు పనిచేస్తుందన్నారు. గత పాలకుల కాలంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక వెనుకబడి పోయాయన్నారు. నేడు పట్టణాలకు దీటుగా గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాల్లో రోడ్డు, మంచినీరు విద్యుత్తు, ప్రాథమిక విద్యా, ప్రాథమిక ఆరోగ్యం వంటి అన్ని మౌలిక సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పోకల శ్రీవిద్యారాజు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ మోసిన్ అలీ, స్థానిక సర్పంచ్ జొన్నలగడ్డ విజయశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మసిమక్కు రజిత నరేందర్, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డితోపాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజ స్థాపనకు కృషి

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 7 ప్రభాతవార్త



ఆరోగ్య సంబంధిత సమాచారిన్ని ఎప్పటిప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేస్తూ ఆరోగ్య సమాజ స్థాపనే ముఖ్య కర్తవ్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డా॥సారా సుల్తానా ఆరోగ్య సిబ్బందికి సూచించారు.శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత ్సవం సందర్భంగా నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో భాగంగా ఆరోగ్య సిబ్బందితో కలిసి ర్యాలి నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన ఆరోగ్య సదస్సులో భరతజాతి వైద్యపితామహుడు "చరకుని" చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.2022-23 సంవత్సరలో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి "ఆరోగ్య దీప్తి" పురస్కారాలను అందించారు.నార్కట్‌పల్లికి చెందిన కె.గీత, మాద ఎడవెల్లి గ్రామానికి చెందిన బి.నాగమణి, యల్లారెడ్డిగూడెం గ్రామం కె.శేఖర్‌లకు పురస్కారాలు అందించారు.ఉత్తమ ఆశా యం.నిర్మలకు పురస్కారం అందజేశారు.కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు,ఆరోగ్యపర్యవేక్షకులు బి.పద్మ, యం.చంద్రకళ, కిశోర్ కుమార్, అజయ్‌కుమార్,శ్రీనయ్య, పి.శ్రీనయ్య, యం.స్వామి,శైలజ, శ్రీనమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14 నుండి పాలిసెట్, టీఎస్ఆర్‌జేసి ఉచిత కోచింగ్

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త: పాఠశాల విద్యాశాఖ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఈనెల 14 నుండి పాలిసెట్, టీఎస్ఆర్‌జేసి ఉచిత కోచింగ్ ప్రారంభం అవుతుందని డీఈఓ అశోక్, ఎంఈఓ భిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఈనెల 12న కోచింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకునే విద్యార్థులు విద్యార్థి,గ్రామ,పాఠశాల పేర్లను 9441140434 నెంబర్‌కు వాట్సాప్ చేయాలని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

వేములపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు చాలా పకడ్బందీగా జరుగుతున్నాయని విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, నిర్భయంగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ సాధించాలని బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమేకల వెంకయ్య కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పరీక్షలు ప్రారంభమైన దగ్గర నుంచి ప్రతిరోజు పేపర్ లీక్ పేర్లతో పత్రికలు, టెలివిజన్‌లలో వార్తలు వస్తుండటంతో అసలు పరీక్షలు జరుగుతాయా? వాయిదా పడతాయా? అని ప్రతిరోజూ అటు విద్యార్థులు ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలకు గురవుతున్నారని తెలిపారు. మరోవైపు విద్యార్థులు పరీక్షలకు భయంతో సరిగా సిద్ధం కాలేకపోతున్నారన్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో పరదీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని ఎటువంటి రాజకీయ జోక్యం పరీక్షలలో అవసరం లేదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు పరీక్షలకు సిద్ధం అయ్యేలా చూసుకోవాలని పరీక్షలపై విద్యార్థులకు తల్లిదండ్రులు మనోధైర్యం కల్పించాలని కోరారు. ఇప్పటికి మూడు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని మిగిలిన మూడు పరీక్షలు అలానే జరుగుతాయని అన్నారు. బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పరీక్షలపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. చిన్నపిల్లల పరీక్షలపై ఎవరైనా రాజకీయం చేయడం తగదన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. పరీక్షలు ప్రశాంతంగా విద్యార్థులు రాసుకునేలా అందరూ సహకరించాలని కోరారు.

# వేసవిలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి ఎస్ఐ శివకుమార్

తిరుమలగిరి 07 ప్రభాతవార్త



వేసవిలో ఎక్కువ దొంగతనాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఇంటి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు విలువైన వస్తువులను ఇంట్లో పెట్టవద్దని, ఆరు బయట నిద్రించే సమయంలో ఇంటికి తాళాలు వేసుకోవాలని, ఇంటి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసు లకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. సమాచారం ఇచ్చినట్లయితే రాత్రి వేళలో పెట్రోలింగ్ చేస్తామని బయటకు వెళ్లే సమయంలో వాట్సాప్ నెంబర్ 8712686040 కి ఇంటి అడ్రస్, ఎన్ని రోజులు వెళ్తున్నామనే విషయాన్ని సంక్షిప్త సందేశం ద్వారా పోలీసులకు అందించాలని చెప్పారు. రాత్రి వేళల్లో అనుమానంగా తిరిగే వ్యక్తులను పలకరించాలని విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి వెళ్లకూడదని ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండామని చెప్పాలన్నారు. ఊరికి వెళ్లిన వారు వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని ఇంటికి చేరుకోవాలని అన్నారు. పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిదని సూచించారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నార్కట్‌పల్లి,ఏప్రిల్ ప్రభాతవార్త

తమ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామస్తులు శుక్రవారం నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి వినతి చేయగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య హామీ ఇచ్చారు.గ్రామంలోని పలు సమస్యలతో పాటు మసీదు వద్ద సిసి రోడ్డు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించి వారికి భరోసా కల్పించారు.

# సొంత ఖర్చులతో తరోడ రోడ్డు మరమ్మతులు

**- ప్రజల ఇక్కట్లను తొలగించేందుకు పనులకు శ్రీకారం**
**- ఈపనులకు కూడా ఎమ్మెల్యే అడ్డుకోవద్దని వినతి**

*జైనథ్,ఆదిలాబాద్,ప్రభాతవార్త:*

మండలంలో తరోడ గ్రామం వంతెన కృంగి పోయి రెండున్నర నెలలుగా వాగు నుంచే ఇబ్బందులకు గురవుతున్న ప్రజ సౌకర్యాం వాగుపై రోడ్డు మరమ్మతులు చేపట్టేందుకు తామే స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ ప్రకటించారు. ఎమ్మెల్యే జోగురామన్న అసమర్థత కారణంగానే ప్రజలు ఇంకా ఇబ్బందులకు గురవుతున్నారని, బ్రిడ్జి మరమ్మతు పనులను సొంత ఖర్చులతో పూర్తి చేసి ప్రజలు కష్టాలు దూరం చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ అన్నారు. ఈమేరకు శుక్రవారం తన సొంత ఖర్చులతో పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి 7కిలో మీటర్ల దూరంలో ఉన్న ఈ బ్రిడ్జి దాదాపు రెండున్నర నెలల క్రితం ఉపయోగంలోకి లేకుండా పోయింది. ఈరోడ్డు మీద నడిచే వాహనదారులకు తృటిలో ప్రమాదం తప్పింది. అప్పట్లో స్థానిక



ఎమ్మెల్యే దీన్ని రెండు మూడు రోజుల్లో బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభిస్తామన్నారు కానీ ఇప్పటి వరకు ఎలాంటి చలనం లేదన్నారు. మరో రెండు నెలల్లో వర్షాకాలం మొదలవుతుందని, అప్పుడైతే పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంటుందన్నారు. ఈ రెండు నెలల్లో తాత్కాలిక బ్రిడ్జి నిర్మిస్తే కానీ వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయం ఉండదన్నారు. జాతీయ రహదారి నుంచి మహారాష్ట్రను కలుపుతూ అంతర్రాష్ట్ర రోడ్డుపై వేల సంఖ్యలో ప్రతినిత్యం వాహనాలు తిరుగుతుంటాయన్నారు. తాత్కాలికంగా నిర్మించిన ఇరుకైనా ఈ రోడ్డు మట్టి రోడ్డుపై పెద్ద సంఖ్యలో వాహనాలు తిరగడంతో గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ అవుతుందని, కొన్ని సార్లు అయితే అదుపు తప్పి వాహనాలు కాలువలో పడిన సందర్భాలుకూడా ఉన్నాయని, కొద్ది రోజుల క్రితం అంబులెన్స్ కూడా పడిందని అయినా స్థానిక ఎమ్మెల్యే జోగురామన్నలో ఎటువంటి చలనం లేదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, జైనథ్ మండల నాయకులు రాందాస్, బండి గజానన్, పోతరాజు,రమేశ్, విఠల్ పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన్న

**-బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

*బజార్‌హత్నూర్, ప్రభాతవార్త:*



పేదింటి బిడ్డకి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన్నల, మామాల అండగా నిలుస్తున్నారని బోథ్ ఎమ్మెల్యేరాథోడ్ బాపురావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయాగ్రామాలకు చెందిన 77 మంది లబ్దిదారులకు రూ.77,08,932 విలువ గల కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ రాజారాం, సర్పంచ లావణ్య, సాయన్న, ఎంపీటీసీ తిరుమల-మురళీకృష్ణ, ఉప సర్పంచ్ విలాస్, మండల నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చర్యలు

**-ఎమ్మెల్యే జోగురామన్న**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



వేసవి నేపథ్యంలో పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే జోగురామన్న స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని ఫిల్టర్ బెడ్‌లో ఇటీవల పలు మరమ్మత్తుల పనులను యుద్ధ ప్రాతిపదికన చేయించగా, ఆధునీకరించిన పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరాను మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పనుల వివరాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రస్తుత నీటి సామర్థ్యం, నీటి సరఫరాను వంటి అంశాలపై ఆరా తీశారు. అనంతరం స్థానిక అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు మంచినీటి సరఫరాలో ఎటువంటి సమస్య ఉత్పన్నం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ వేసవి కాలంలో సాధారణంగా ప్రజలు ఎదుర్కొనే మంచి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఫిల్టర్ బెడ్‌లో చిన్నపాటి మరమ్మతులు, పరికరాల మార్పు వంటి పనులను ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయించామని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కమిషనర్ శైలజ, కౌన్సిలర్లు అశోక్ స్వామి, ఆవుల వెంకన్న, ప్రకాష్, డాక్టర్ లక్ష్మణ్, బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు స్వరూపరాణి, బొడగం మమత పాల్గొన్నారు.

## గులాబీమయమైన బజార్‌హత్నూర్

**- బైక్ ర్యాలీతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం**
**- బీఆర్ఎస్‌లో పలువురు చేరిక**

*బజార్‌హత్నూర్, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేకు మండల గులాబీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా స్వాగతించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు బజార్‌హత్నూర్ మండల కేంద్రానికి కూడా రోడ్లు సరిగా లేని రోజులు చూశాం.. కానీ ఈ రోజు తెలంగాణ రాష్ట్రం వచ్చాక గిరిజన గ్రామాల చిరకాల వాంఛలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పాటు పడ్డ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు. మనం చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికీ చేర్చాలన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మండల కన్వీనర్ రాజారాం, అధికారప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, సర్పంచ్ లావణ్య సాయన్న, ఎంపీటీసీ తిరుమల మురళీకృష్ణ, ఉప సర్పంచ్ విలాస్, ఎఎంసీ చైర్మన్, ఆయా మండలాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో జాప్యం వల్లే నిండు ప్రాణం బలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

ఖానాపూర్ పట్టణంలో గురువారం రోజున పట్టణంలోని రోడ్డు వెడల్పు పనుల జాప్యం వలన రోడ్డు ప్రమాదం సంభవించి ఒక నిండు ప్రాణం బలి అయింది. ఈమేరకు శుక్రవారం మునిస్పాలిటి పాలకవర్గ సభ్యులందరూ పార్టీలకు అతీతంగా ఒకోట చేరి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్, కమీషనర్ రోడ్డు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే నిన్న ట్రాక్టర్, బైక్ ప్రమాదంలో ఒక నిండు ప్రాణం బలి అయిందని, ఇంకెన్ని ప్రమాదాలు జరిగిన తర్వాత రోడ్డు పనులు పూర్తి చేస్తారో చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. రోడ్డు పనులకు కనీస పర్యవేక్షణ లోపించిందని, పట్టణం మొత్తం దుమ్మూధూళితో నిండిపోయిన అసలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ రోడ్డు పనుల జాప్యం, ఖానాపూర్ మున్సిపల్ పని తీరుపై జిల్లా కలెక్టర్‌నఉ అన్ని పార్టీల కౌన్సిలర్లు అందరూ కలిసి విషయాలను వివరిస్తామని తెలిపారు. ఇకనుంచి ప్రతీరోజు మూడు పూటలా రోడ్డుకు ఇరువైపులానీళ్లు చల్లించడంతో పాటు యూనియన్ బ్యాంక్ ముందున్న బ్రిడ్డిజ వల్ల రోడ్డు ఇరుకై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, కాబట్టి వెంటనే వాటిని తొలగించి రోడ్డు వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. శనివారం నుంచి రోడ్డుకు ఇరువైపులా నీరు పోయించకపోతే ఆదివారం రోజున ఇదే రహదారిపై టెంటువేసి నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు. రోడ్డు వెడల్పు పనులపై నిర్లక్ష్యం వహించే సంబంధిత అధికారులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, కౌన్సిలర్లు నాయిని స్రవంతి సంతోష్, అఫ్రీన్‌బేగం అమనుల్లాఖాన్, గుగ్లావత్ కిశోర్ నాయక్, ఫౌజియా షబ్బీర్‌పాషాలు పాల్గొన్నారు.

## సైనికల్ స్కూల్‌లో సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే

*కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త:*



పట్టణంలోని దుర్గం తులసిరామ్ హారిక దంపతుల కుమార్తె శశి వెన్నెల సైనిక్ స్కూల్‌లో ఆల్ ఇండియా స్థాయిలో ఆరవ తరగతి ఎంట్రాన్స్ పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి చంద్రపూ ర్‌లోని సైనిక్ స్కూల్‌లో ప్రవేశం పొందిన సందర్భంగా శుక్రవారం తల్లిదండ్రులతో కలిసి ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కోనేరు కోన్నపను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినికి ఆశీస్సులు తెలిపారు. ఉన్నత చదువులు చదవాలని నా వంతుంగా ఎలాంటి అవసరం వచ్చినా తప్పకుండా కృషిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం చరణ్‌దాస్, ఎటుకూరి శ్రీనివాస్‌రావు, హనుమంతు, జి.పూర్ణచందర్‌రావు, జాడి కేశవ్, రైతు సేవా సమితి అధ్యక్షుడు కోంర్ర జగ్గాగౌడ్, సాంబశివరావు, పి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల కోసం సింగరేణిని కాపాడుకోవాలి

**-మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

*నస్పూర్, ప్రభాతవార్త*

భావితరాల భవిష్యత్తు కోసం సింగరేణి సంస్థను కాపాడుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ నిరసిస్తూ నేడు తలపెట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని సింగరేణి కార్మికులు, ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. సింగరేణి సంస్థపై ఆధారపడి వేల కుటుంబాలు జీవిస్తున్నాయని అన్నారు. భారతీయ జనతా పార్టీ దేశంలో ప్రస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు. కొత్త బొగ్గు గనులు ప్రారంభం కాకపోతే సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. మోడి దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ వస్తున్నారని, దేశ ప్రజలు బిజేపికి తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. సింగరేణి పరిరక్షణకై చేపడుతున్న ఈ మహాధర్నాలో రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, కోల్ బెల్ట్ ప్రాంత ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సుబ్బాయ్య, ఈసంపల్లి ప్రభాకర్, మెరుగు పవన్ కుమార్, వంగ తిరుపతి, రేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లా రెడ్డి, పూదరి కుమార్, మల్లయ్య, మహేష్, అహ్మద్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

